




నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 20 మే 2025 పేజీలు 8


విజన్ @ 2047 లక్ష్యాల సాధనలో తొలిమెట్టు..

# ప్రజా సమస్యల పరిష్కారమే...



- నిబద్ధతతో, నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలి
- అర్జీల పరిష్కారంలో సంతృప్తి అనేది అత్యంత ప్రధానం
- సమస్యకు తప్పక పరిష్కారం లభిస్తుందనే భరోసా అధికారులు కల్పించాలి
- అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపితే కఠిన చర్యలు తప్పవు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**జగ్గయ్యపేట, మే 19, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీల పరిష్కారంలోనూ.. సంక్షేమం, అభివృద్ధిలోనూ జిల్లాను నెంబర్ 1గా నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని, ప్రతి అర్జీని సకాలములో నాణ్యవంతంగా పరిష్కరించాలని.. విజన్ ఏ 2047 లక్ష్యాల సాధనలో ప్రజా సమస్యల పరిష్కారమే తొలి మెట్టని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని

మిగతా 2లో...



# నాణ్యతతో కూడిన వైద్యమే లక్ష్యం

## వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్

**విజయవాడ, మే 19, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి అత్యంత నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ బ్లడ్ సెల్, విజయవాడ హీమోఫీలియా సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడ హయత్ ప్లేస్లో నిర్వహించిన రెండు రోజుల బ్లీడింగ్ డిజార్డర్స్ కాన్సెన్సస్ సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీమోఫీలియా వంటి అరుదైన, దీర్ఘకాలిక వ్యాధులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సకాలంలో రోగ నిర్ధారణ, తగిన చికిత్సకు స్క్రీనింగ్ కీలకమన్నారు. ఇది ఆరోగ్య ఫలితాలను, జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని చెప్పారు. మెరుగైన మౌలిక సదుపాయాలతో ఈ రుగ్మతలపై పోరాడేందుకు ఉత్తమ భవిష్యత్తును నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హీమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ ఎంబీఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాలలో హీమోఫీలియాతో

మిగతా 2లో

తెలుగు వాడి సత్తాని ప్రపంచానికి చాటి చెప్పింది ఎన్టీఆర్ 8

# కష్టపడిని ప్రతి ఒక్కరికీ పదవులు

## రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రికొల్లు రవీంద్ర

**విజయవాడ బ్యూరో, మే 19, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మన్నూరు సుగుణమ్మ ప్రమాణ స్వీకార వేడుకలు విజయవాడలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేశారు.. ఈ వేడుకల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాము పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందనడానికి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేటీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుగుణమ్మ ఉదాహరణ అని అన్నారు... సుగుణమ్మ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని సభా వేదికగా పంచుకుంటున్నానన్నారు. కూటమి పొత్తులో భాగంగా సీటు కోల్పోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించడంలో సుగుణమ్మ అత్యంత కీలకంగా వ్యవహరించారన్నారు. గతంలో శాసనసభ్యులుగా తిరుపతి ప్రజలకు సేవలు అందించారన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు.. రాష్ట్రాన్ని పచ్చదనంగా మార్చేందుకు సుగుణమ్మ చర్యలు తీసుకోవాలన్నారు.. ఆమె



పర్యవేక్షణలో పరిశుభ్రత, పచ్చదనంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సన్మాన వేడుకలో మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పదవి ఇచ్చి నాకు గురుతర బాధ్యతను అప్పగించారన్నారు. నాకిచ్చిన పదవికి సంపూర్ణ న్యాయం చేసేందుకు నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతిని మరింత సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. రాజధాని అమరావతిని

మిగతా 2లో

# నేడు మినీ మహానాడు

వివరాలు 4లో...

(మొదటిపేజీ తరువాయి)

## కష్టపడిని ప్రతి ఒక్కరికీ పదవులు

పచ్చదనంతో నింపేందుకు తన వంతు కష్టపడి పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని కాపాడుకుని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పచ్చదనాన్ని కాపాడుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. నన్ను ప్రత్యేకంగా గుర్తించి ఈ పదవి ఇచ్చి మన అందరికీ సీఎం చంద్రబాబు నాయుడు గౌరవాన్ని కల్గించారన్నారు. సుందర, వికసిత్ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. నాకిచ్చిన ఈ బాధ్యతను నూటికి నూరు శాతం నెరవేర్చుతానన్నారు. నాకు ఇచ్చిన పదవికి తప్పని సరిగా న్యాయం చేస్తానని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన మన్నూరు సుగుణమ్మ ను ఘనంగా సన్మానించిన వారిలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు లతోపాటు శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, పులివర్తి నాని , శ్రావణి, ఎమ్మెల్సీ గ్రీష్మ, ఐలాపురం వెంకయ్య తదితరులు ఉన్నారు.

## నాణ్యతతో కూడిన వైద్యమే లక్ష్యం



అనేకమంది జీవనం సాగిస్తున్నారని చెప్పారు. విజయవాడ (1100 మంది), విశాఖపట్నం (900) ఉన్నారన్నారు. సుమారు 2,000 మంది హీమోఫీలి యా రోగులు ఈ రెండు ప్రాంతాలలో ఉన్నారని చెప్పారు. వీరికి వైద్య, ఆర్థిక, మానసిక, సామాజిక సహాయం అందుతుందన్నారు. దేశంలో సీఎంసీ (వెల్లూరు), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునోహీమటాలజీ (ముంబై) వంటి కొన్ని కేంద్రాల్లో మాత్రమే జీన్స్ ఆధారిత, రోగ నిర్ధారణ సేవలు కలవన్నారు. సకాలంలో నిర్ధారణ జరగాలన్నారు. ఒకవేళ చికిత్స లేకపోతే జీవితకాలం 25 ఏళ్ల లోపేనన్నారు. అందుబాటులో ఉన్న కొత్త చికిత్స పద్ధతుల్లో ఒకటైన ఎమిసిజుమాబ్ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో 45 మంది పిల్లలు రక్తస్రావం లేని జీవితం గడుపుతున్నారని చెప్పారు. ఇది నెల రోజుల పాటు రక్తస్రావాన్ని అడ్డుకోగలదన్నారు. కేరళ, రాజస్థాన్, కాశ్మీర్, అస్సాం రాష్ట్రాలు 'ఫ్యాక్టర్ మిమికింగ్' ఔషధాలతో ప్రొఫిలాక్సిస్ పద్ధతిని విజయవంతంగా అమలు చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఒక సమన్వయపూరిత జాతీయ విధానం అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా బీటీఎస్ & బ్లడ్ సెల్, ఏపీఎస్ఏసీఎస్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బీ ప్రసన్న మాట్లాడుతూ దేశంలో ఇరవై వేల మంది పైగా హీమోఫీలియా రోగులు నమోదై ఉన్నారన్నారు. వాస్తవానికి ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. దీనికి ప్రధాన కారణం.. సరైన నిర్ధారణ లేకపోవడం, పర్యవేక్షణ లోపం అన్నారు. ముందుగా గుర్తించడం, వ్యక్తిగత చికిత్స ద్వారా దీర్ఘకాలిక ఫలితాలు సాధించే దిశగా వ్యవస్థలు, సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలన్నారు. సమస్య వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా, ప్రొఫిలాక్సిస్ ద్వారా హీమోఫీలియా బాధితుల ఆరోగ్యం, జీవన నాణ్యత మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ (మంగళగిరి) ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్, హెమోథెరపీ విభాగం అదనపు ప్రొఫెసర్ డాక్టర్ ఐఎస్ చైతన్య మాట్లాడుతూ చికిత్స చేయని ప్రతి రక్తస్రావం రోగి జీవితంలో దాదాపు 16 రోజులను కోల్పోతున్నారన్నారు. దేశంలో 1.4 లక్షల మంది హీమోఫీలియా బాధితులు ఉన్నారని ఒక అంచనా అన్నారు. దేశంలో ప్రొఫిలాక్సిస్ స్వీకరణ రేటు కేవలం 4 నుంచి 5 శాతం మాత్రమే ఉండగా, అంతర్జాతీయంగా అది 95 శాతానికి చేరిందన్నారు. ఈ తేడా వల్ల ఉత్పాదకత కోల్పోవడం, శారీరక వికలాంగత పెరగడం, దీర్ఘకాలిక ఖర్చులు పెరగడం వంటి సమస్యలు వస్తున్నాయన్నారు. ఇవన్నీ ముందస్తు జాగ్రత్తల వ్యయానికి రెండు మూడు రెట్లు అధికం అన్నారు. ముందు జాగ్రత్తలు వల్ల పిల్లలకు చదువులో అంతరాయం ఉండదన్నారు. పెద్ద వారికి ఉద్యోగం, జీవనోపాధి కొనసాగుతుందని చెప్పారు. కనుక ఇది జాతీయ స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశమన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన క్లినికల్ హీమటాలజిస్టు డాక్టర్ విక్రం కుమార్ మాట్లాడుతూ హీమోఫీలియా బాధితులు ప్రొఫిలాక్సిస్ (ముందస్తు చికిత్స)ను తొలి దశలో ప్రారంభిస్తే.. రక్తస్రావం తీవ్రతను తగ్గించడంతో పాటు దీర్ఘకాలిక వికలాంగతను కూడా నివారించవచ్చని చెప్పారు. సాధారణంగా రక్తస్రావం వచ్చినపుడే మందులు వేసే 'ఆన్ - డిమాండ్' విధానంతో పోలిస్తే, ప్రొఫిలాక్సిస్ వల్ల జీవన నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు. దీని వల్ల ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వాస్తవ అనుభవాలు, బడ్జెట్ ప్రణాళికలో అనుసరించాల్సిన ఉత్తమ విధానాలు, ప్రొఫిలాక్సిస్ని ఇప్పటికే ప్రజారోగ్య వ్యవస్థల్లో చేర్చిన రాష్ట్రాల నుంచి వచ్చిన ఉదాహరణలపై చర్చించారు. ప్రొఫిలాక్సిస్ చికిత్సను నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) లో చేర్చాలని, తద్వారా దేశవ్యాప్తంగా సమానమైన ఆరోగ్య పరిరక్షణ, స్థిరమైన ఫలితాలు సాధ్యపడతాయని పిలుపునిచ్చారు. ఇతర సెషన్లలో హీమోఫీలియా నిర్వహణ, నిర్ధారణలో ఉన్న లోపాలు, మహిళల్లో రక్తస్రావ సంబంధిత వ్యాధులు, సికిల్ సెల్ డిసీజ్, థలసీమియా, ఎన్ఎస్పీఏఈఎం, ఈ-రక్తకోష్ వంటి డిజిటల్ టూల్స్ వినియోగంపై కూడా చర్చ జరిగింది.

విజన్ @ 2047 లక్ష్యాల సాధనలో తొలిమెట్టు

# ప్రజా సమస్యల పరిష్కారమే

(మొదటిపేజీ తరువాయి)

సోమవారం జగ్గయ్యపేట బి. కన్వెన్షన్‌లో నిర్వహించారు. శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)తో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. నందిగామ డివిజన్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం విజయవాడలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. అయితే వేసవి నేపథ్యంలోనూ అదేవిధంగా డివిజన్ స్థాయిలో కూడా ప్రణాళిక ప్రకారం జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహించాలనే ఉద్దేశంతో సోమవారం జగ్గయ్యపేటలో జిల్లాస్థాయి పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరించడం ఎంత ప్రధానమో అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించడం అంతే ప్రధానమని, అర్జీల పరిష్కార సంతృప్తి స్కోర్ ను పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి అధిక అర్జీలు అందుతున్నాయని వీటిపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ప్రత్యేకంగా దృష్టి సారించారని క్రమం తప్పకుండా ప్రతి అంశంపైనా సమీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్లు ఎంపీడీవోలు, సర్వేయర్లు తదితరులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్య పరిష్కార సామర్థ్యం అనేది పాలనపై ప్రజల్లో విశ్వాసం పెంచుతుందని, ప్రతి అర్జీని పారదర్శకత, జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు.

**మొత్తం 461 అర్జీలు :** మొత్తం 461 అర్జీలు స్వీకరించగా.. వీటిలో నందిగామ మండలానికి చెందినవి 38, చందర్లపాడు నుంచి 8, వీరుల్లపాడు నుంచి 4, కంచికచర్ల నుంచి 8, పెనుగంచిప్రోలు నుంచి 56, వత్సవాయి నుంచి 44, జగ్గయ్యపేట మండలం నుంచి 222 అర్జీలు రాగా మిగిలినవి ఇతర మండలాల నుంచి వచ్చాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వారం రోజుల్లోగా కార్యాచరణ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, డి.ఆర్.డి.ఎ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎస్పీలు ఏబీజీ తిలక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



### రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

ప్రజల సమస్యలను సావధానంగా విని.. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. నియోజకవర్గ ప్రజలు విజయవాడ వెళ్లనవసరం లేకుండా సోమవారం జగ్గయ్యపేటలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందం కలిగిస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న అనంతరం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారుల సమక్షంలోనే అర్జీలు స్వీకరించి వాటి తక్షణ పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగానికి స్పష్టమైన మార్గనిర్దేశం చేయడం జరిగిందన్నారు. పెన్షన్ల మంజూరు, ఇంటి స్థలం మంజూరు, ఉపాధి కల్పన తదితరాలపై ప్రజలు అర్జీలు సమర్పించడం జరిగిందని.. నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు బీ కన్వెన్షన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద సృష్టి, వర్మీ కంపోస్ట్, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ స్టాళ్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.




## స్మశానంలోకి వెళితే దేవాలయంలోకి వెళ్ళినట్టు ఉండాలి

**పెడన,మేజర్ న్యూస్:** దశాబ్దాలు గడుస్తున్నా పట్టణంలో గల హిందూ స్మశాన వాటిక( ఆర్ఎస్ నెంబర్ 278, విస్తీర్ణం13.57 సెంట్లు) భూమి అభివృద్ధికి నోచుకోక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఇప్పటికైనా స్మశాన వాటిక అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి, పరిరక్షణ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శ్రీ గంగా పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామి దేవస్థానములో స్మశాన వాటిక అభివృద్ధి, పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు మనమందరం ఎంతో తపన పడుచున్నామని దశాబ్దాల కాలం గడుస్తున్న మన బలమైన ఆకాంక్ష ఇప్పటి వరకు నెరవేరలేదు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు స్మశానం లోకి వెళితే దేవాలయంలోకి వెళ్లిన అనుభూతి రావాలని అన్నారు.గత ఎన్నికలలో అభ్యర్థులుగా ఉన్న మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు బాల సౌరి, నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా అభివృద్ధి కొరకు నిధులు సమకూరుస్తామని చెప్పటం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మన ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ, ఇతర పారిశ్రామిక సంస్థల నుండి నిధులు క్రమంగా సమకూర్చుకొని వాటి ద్వారా మన హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పరుచుకోవాలన్నారు. అనంతరం అభివృద్ధిపై చర్చ జరిపారు.ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక అభివృద్ధి, పరిరక్షణ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు ఉన్నారు.

## వీరులపాడు లో సుందరయ్య స్థూపం ఆవిష్కరణ



**వీరులపాడు, మే 19, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని పరిష్కరించుకొని గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య స్థూపం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొని సుందరయ్య స్థూపం ఆవిష్కరణ చేశారు. బాబురావు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ప్రజాసేవకే అంకితం చేశారని తెలిపారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా పేరు గడించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోడూరు పిచ్చేశ్వరరావు, వట్టికొట్నడ పార్థసారథి, కోట కళ్యాణ్,షేక్ లాల్ అహ్మద్ గౌస్, చాట్ల రవి, సిపిఐ నాయకులు వట్టికొట్నడ చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం వినతి



**జగ్గయ్యపేట మే 19 మేజర్ న్యూస్ :** మండలంలోని పలు సమస్యలు పరిష్కరించని కోరుతూ సోమవారం పట్టణ సమీపంలోని బి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ నాయకులు కె లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, కోట కృష్ణ, జై వెంకటరావు ల ఆధ్వర్యంలో కలెక్టర్ లక్ష్మి శను కలిసి ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి ఇళ్ల స్థలాలను గండ్రాయి గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో ఇవ్వటం వలన అక్కడికి వెళ్ళటానికి లబ్ధిదారులు ఎవరు ఇష్టపడలేదని తక్షణమే షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, షేర్ మహమ్మద్ పేట సమీపంలో గల ఆటోనగర్ ఇండస్ట్రియల్ పార్కులో ఫార్మా కంపెనీల వలన వచ్చేటటువంటి కాలుష్యం వలన షేర్ మహమ్మద్ పేట, షేర్ మహమ్మద్ పేట అడ్డ రోడ్డు సాయి నగర్, ఆటోనగర్, పట్టణ సమీపంలోని శాంతినగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఈ ఫ్యాక్టరీ నుండి వచ్చేటటువంటి కాలుష్యం వలన చర్మ సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, కిడ్నీ, గర్భకోశ సంబంధిత వ్యాధులు, టిబి వంటి వ్యాధులు వస్తున్నాయని, అడ్డరోడ్ సాయి నగర్, శాంతినగర్ లలో భూగర్భ జలాలు సైతం కలుషితమై వాడుకొనుటకు, తాగుటకు నీరు ఉపయోగపడటం లేదని దీంతో వాటర్ ను ఆయా ప్రాంతాల ప్రజలు కొనుక్కోవాల్సి వస్తుందని కాబట్టి తక్షణమే ఈ ఫ్యాక్టరీలను ఈ ప్రాంతం నుండి తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. జగ్గయ్యపేట ప్రాంతంలో విద్యను అభ్యసించుటకు పేద, మధ్య తరగతి ప్రజల కొరకు జూనియర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలోని టీచర్స్ కాలనీ ఎదురుగల శంకురెడ్డిపాలెంలో గత 50, 60 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప స్తంభాలు తుప్పుపట్టి కూలటానికి సిద్ధంగా ఉన్నాయని, ఆ స్తంభాలపై గల విద్యుత్ వైర్లు వంగిపోయి ఎప్పుడు పడతాయో అనే భయంతో ప్రమాదపరితంగా ఉన్నాయని తక్షణమే ఆ స్తంభాలు, విద్యుత్ వైర్లు తొలగించి రోడ్డు ప్రక్కన వేయాలని, జగ్గయ్యపేట సమీపంలోని పాలేరు బ్రిడ్జి ఇటీవల వచ్చిన వరదలకు దెబ్బతింది, దాన్ని తాత్కాలికంగా మరమ్మతులు చేశారని, ఆ బ్రిడ్జిని శాశ్వత పరిష్కారంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, షేర్ మహమ్మద్ పేట అడ్డరోడ్డు సమీపంలో గల హైవే బస్టాండ్ ను గత ప్రభుత్వంలో మౌలిక వసతులు కల్పించకుండా ప్రారంభించారని ఆ హైవే బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించి బస్టాండ్ ను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు



# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**విజయవాడ బ్యూరో, మే 19, మేజర్ న్యూస్ :** అర్జీదారుడు సంతృప్తి చేందేలా స్పష్టమైన సమాచారంతో ఆర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధి కారి ఎం. లక్ష్మీ నరసింహం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కింది స్థాయి సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని అర్జీలు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఎండ వేడిమిని సైతం లెక్కచేయక సుదీర

## స్పష్టమైన సమాచారంతో అర్జీలకు పరిష్కారం చూపండి..

### డీఆర్వో ఎం లక్ష్మీ నరసింహం.

ప్రాంతాల నుండి తరలి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారన్నారు. వారి ఆశలను నేరవేర్చి సమస్యలకు పరిష్కారం చూపడంలో జవాబుదారి తనంతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు.

రెవెన్యూ శాఖకు సంబంధించి 23, ఎంఏయుడి 8, పంచాయతీరాజ్ 5, సర్వే 5, పౌరస రఫరాలు 4, పోలీస్ శాఖకు 3, డిఆ ర్‌డిఏ 2, వైద్య 2, కోఆపరేటివ్ 2, హౌసింగ్, ఏపిసిపి డిసిఎల్, డ్వామా, విద్య, దేవాదాయ శాఖ, అటవీ, జలవనరులు, సమగ్ర శిక్ష, ఎస్సీ కార్పోరేషన్‌కు సంబం ధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 63 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 25 అర్జీలను స్వ యంగాను 38 అర్జీలను ఆన్‌లైన్ ద్వారా స్వకరించిన్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 89 ఫిర్యాదులు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, ఆదేశాలు మేరకు డి.సి.పి.లు ఏ.బి.టి. ఎస్.ఉదయారాణి, కృష్ణ మూర్తి నాయుడు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 89 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 42, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 09, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 07, దొంగతనాలకు సంబంధించినవి 02, కొట్లాటకు సంబంధించినవి 07, సైబర్ నేరాలకు సంబంధించి 03, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 19, మొత్తం 89 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి. ఎస్.ఉదయారాణి, డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.





# ప్రజల సమస్యలను తీర్చడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నాం

### జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు

మచిలీపట్నం మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టమ్ మీ కోసం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి విచ్చేశారు. ఎస్పీ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి,



వారి సమస్యలను నిశితంగా విని, వారి సమస్య ఆధారంగా సంబంధిత పోలీసు అధికారులకు ఆఫిర్యాదులపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా పని చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, ఉద్యోగాల పేరుతో జరిగిన మోసాలు, సివిల్ తగాదాలు వంటి వివిధ అంశాలపై మొత్తం 33 పిటీషన్లు స్వీకరించారు. ఈ పిటీషన్లను వేగంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# మనబోతుల శ్రీరామ్‌కు పలువురు నాయకుల శుభాకాంక్షలు



**నందిగామ, మే 19, మేజర్ న్యూస్:** రాష్ట్ర బిసి సెల్ ఆర్గనేజర్ సెక్రిటర్ మనబోతుల శ్రీరామ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పలువురు కుటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. వారి స్వగృహంలో నిర్వహించిన వేడుకలలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ప్రెసిడింట్ ఏచూరి రాము,సెక్రిటర్ కాసర్ల లక్ష్మీ నారాయణ, ఖాజ, కోటేశ్వరమ్మ,గోరంట్ల పుల్లయ్య నాయిని, శ్రీనువాసరావు తదితర తెలుగుదేశం పార్టు నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలు అందే ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రజల సమస్యలను వేగంగా, సమర్ధవంతంగా పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించడంతో పాటు, వాటికి శాశ్వత పరిష్కారం కనుగొనడంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 12, ఇంజనీరింగ్ 3, రెవెన్యూ సంబంధించినవి 1, వైద్య & ఆరోగ్యం 1, మొత్తం కలిపి 17 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ప్రాజెక్ట్. డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజీస్ట్ సూర్య కుమార్ పాల్గొన్నారు.

# నేడు టీడీపీ నియోజకవర్గ మినీ మహానాడు

**నందిగామ, మే 19, మేజర్ న్యూస్:** పట్టణం శివారు మధిర ఆర్చి రోడ్ ఆర్ఎస్ గార్డెన్స్‌లో నందిగామ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తదితర రాష్ట్ర నాయకులు పాల్గొనదులు.. కావున తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పార్టీ సానుభూతిపరులు అందరూ తప్పక హాజరై కార్యక్రమం జయప్రదం కోరారు.



# ప్రజల నుండి అందే అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి







## సానుకూలంగా సకాలంలో అర్జీలను పరిష్కరించాలి

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సానుకూలంగా సకాలంలో పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి ఆర్డిఓ కే స్వాతి సర్వ శిక్ష ఏపీసీ మిదినీసింగ్ లతో కలసి మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.అపకారం కలెక్టరేట్లో మొత్తం 157 అర్జీలు అందాయి. వాటిలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:పెడన మండలం తోటమూల గ్రామానికి చెందిన దివ్యాంగులు వల్లభ ఆదినారాయణ అర్జీ ఇవ్వడానికి రాగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ స్వయంగా వేదిక నుండి క్రిందకి దిగివచ్చి అతని సమస్యను ఎంతో ఓపికగా ఆలకించి అతను కోరిన అంత్యోదయ అన్న యోజన పథకం కింద రేషన్ కార్డును మంజూరు చేయాలని డి.ఎస్.ఓ పార్వతికి సూచించారు.మచిలీపట్నం నగరంలోని చిలకలపూడి నివాసి కే దేవి మాట్లాడుతూ తనకు ఇళ్ల స్థలము లేదని, ఇళ్ళ స్థలం కోసం సచివాలయంలో అర్జీ పెట్టుకున్నామని, ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదని, తనకు చేయి కూడా విరిగిందని, తాము అద్దె ఇంట్లో నివసిస్తున్నామని అద్దెలు కట్టుకోలేక పోతున్నామని ఇళ్ల స్థలము ఇవ్వవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు.కోడూరు మండలం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి ఆవుల బసవయ్య మాట్లాడుతూ రామకృష్ణాపురం రెవిన్యూ లో ఇరాలి మేజర్ మురికి కాలువ ఉన్నదని, దాని కింద చిన్న సన్నకారు రైతులు ఆక్వా సాగు చేస్తున్నారని, కొంతమంది మత్స్యకారులు వేట ద్వారా జీవనం సాగిస్తున్నారని, మోపిదేవి భాస్కరరావు చెరువు నుండి పాలకాయ తిప్ప అవుట్ ఫాల్స్ వరకు డ్రైనేజీ కట్ట గండ్లు పడి, ముళ్ళ తుమ్మ చెట్లతో మూసుకుపోయి నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని, ఆ గండ్లను పూడ్చి ముళ్ళ మండలను తొలగించాలని ఆక్వా రైతులు, మత్స్యకారులు నడవడానికి సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు.గూడూరు మండలం ముక్కోలు ఎస్సీ కాలనీ వాసులు శాకల మహేష్, ఎస్ వాసు, ఎన్ ప్రభాకర్ రావు, గుమ్మడి వెంకటేశ్వరరావు తదితరులు తమ గ్రామంలో కర్ర సూరమ్మ అనే మహిళకు జగనన్న కాలనీలో ఇళ్ళ స్థలం మంజూరు చేశారని, ఇంటి నిర్మాణం కోసం 40 సిమెంట్ కట్టలు, 30 ఇనుప చువ్వలు, 10 టన్నులు ఇసుక గ్రామ సచివాలయం ద్వారా ఇచ్చారని ఆ సామాగ్రిని ఆమె కుమారుడు జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణం చేయకుండా ముక్కోలు ఎస్సీ కాలనీ వెళ్లే రహదారి పక్కన పిడబ్ల్యూ కాలువ గట్టుమీద ఇంటి నిర్మాణం చేశారని, ఆ నిర్మాణానికి రోడ్డు కానించి దడీ కట్టారని మనుషులు పశువులు దడి పక్కకి వెళ్తుంటే నానా దుర్భాషలాడుతున్నారని, వాహనం రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉందనీ, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగపరిచిన అధికారుల మీద శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, సొమ్ము తిరిగి వసూలు చేయాలని, పట్టాను రద్దు చేయాలని, మార్జిన్ లేకుండా ఆక్రమించుకున్న స్థలాన్ని తిరిగి మార్జిన్ ఇప్పించాలని ఫిర్యాదు చేస్తూ అర్జీ అందజేశారు.ఆంధ్రప్రదేశ్ మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి బిక్షాలు అర్జీ అందజేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్ఏ మేల్ గా పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం ఉత్తర్వులు అనుసరించి ప్రస్తుత పిహెచ్సిఎల్ నుంచి తప్పించి ఎన్ వి బి డి సిపి ప్రోగ్రాంలో పనిచేయుట కోసం రీడిప్లయ్మెంట్ ద్వారా సర్దుబాటు చేస్తున్నారని ఈ విషయంలో ఎస్సీ కేటగిరిలో అభ్యర్థులను నూతనంగా అమలు జరుగుతున్న ఎస్సీ ఏబీసీ వర్గీకరణ ప్రకారం చేయాలని కోరారు. అంతకు మునుపు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఐ గాట్ కర్మయోగి ఆన్లైన్ శిక్షణ తరగతుల కింద 8 కోర్సులను ప్రతి ఒక్క ఉద్యోగి పూర్తిచేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూచించారు.ఈ శిక్షణ తరగతుల పైన త్వరలో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమీక్ష జరుగుతున్నారని, ప్రస్తుతం కృష్ణాజిల్లా 18వ స్థానంలో ఉందని ఈనెల 20వ తేదీ మంగళవారం లోగా అందరూ ఉద్యోగులు శిక్షణ తరగతులు పూర్తిచేసి జిల్లాను ముందంజలో నిలిపేలా చొరవ చూపాలన సూచించారు.జిల్లాలో గత సంవత్సర కాలంగా వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిపై ఒక పుస్తకం తయారు చేస్తున్నామని ఇందుకు సంబంధించిన వివరాలను ఇంకా చాలామంది అధికారులు ఇవ్వలేదంటూ ఈ సోమవారం సాయంత్రం కల్లా సిపిఓ కు ఆ నివేదికను అందజేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం బదిలీలను అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆ ఉత్తర్వుల మేరకు అధికారులందరూ వారి పరిధిలో బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం పై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఈనెల 20వ తేదీ మంగళవారం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారని ఆలోగా పెండింగ్లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 22,770 అర్జీలు రాగా అందులో 20,865 అర్జీలు పరిష్కరించబడ్డాయని ఇంకా 1905 అర్జీలు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా సకాలంలో పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా 13 గడువు మీరిన అర్జీలు ఇంకా అపరిష్కృతంగా ఉన్నాయని వాటిలో పంచాయతీరాజ్ శాఖలో 5, ఆర్డబ్ల్యూఎస్ శాఖలో 6 అర్జీలు ఉన్నాయని వాటిని ఇంకా ఎందుకు పరిష్కరించకుండా ఉంచారని ప్రశ్నిస్తూ వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు.కోర్టుకు సెలవులు అయినప్పటికీ కోర్టు జారీ చేసిన చివరి ఉత్తర్వులను ఇంకా అమలు చేయలేదని వాటిని కచ్చితంగా సంబంధిత అధికారులు అమలు చేయాలన్నారు. జలవనరుల శాఖలో ఇంకను 11 కేసులు కౌంటర్లు దాఖలు చేయలేదని వాటికి వెంటనే కౌంటర్లు వేయాలని ఆదేశించారు.

పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013కు సంబంధించి గోడపత్రాలను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ చట్ట ప్రకారం అన్ని ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హోములు, పరిశ్రమలు, క్రీడా సంస్థలు,ఆసుపత్రులు, సహకార సంస్థలు, విద్యాసంస్థలు కార్పొరేషన్ తదితర ప్రదేశాల్లో పని చేసే చోట 10 మంది కన్నా తక్కువగా ఉన్నా సరే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారందరి పట్ల కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ప్రతి చోట అంతర్గత కమిటీలను నియమించుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో 45 వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో శిబిరానికి 5000 రూపాయలు విలువచేసే క్రీడా సామాగ్రిని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డ్వామా,డిఆర్డిఏ పి డీలు శివప్రసాద్, హరిహరనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, డిఎస్ఓ పార్వతి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, డిటి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, ఏపీఎంఐపీ పి డీ విజయలక్ష్మి,ఐ సి డి ఎస్ పి డి ఎం ఎన్ వాణి, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మంచినీటి చెరువుపై సింగలూరు గ్రామస్తుల వినతులు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలోని చంద్రాల పంచాయతీ శివారు సింగలూరు మంచినీటి చెరువు భూమికి హద్దులు నిర్ణయిస్తూ సర్వే చేయించి మంచినీటి చెరువు పరిరక్షణకు తోడ్పడవలసినదిగా డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, సింగలూరు గ్రామస్తులు గుడ్లవల్లేరు తహసీల్దార్ బి.లోకరాజును సోమవారం కలసి వినతిపత్రం సమర్పించారు.

సింగలూరు గ్రామస్తుల సమస్యలు సావధానంగా ఆలకించిన తహసీల్దార్ లోకరాజు మంగళవారం మంచినీటి చెరువు భూమి పరిస్థితులను పరిశీలించి, అవసరమైన పక్షంలో బుధవారం చెరువు సర్వేకు ఉపక్రమిస్తామని తెలుపుతూ, సర్వేకు ఏర్పాట్లు చేయాలంటూ గ్రామ సర్వేయరును ఆదేశించారు.

**ఎంపిడిఓకు వినతి :** సింగలూరు మంచినీటి చెరువుకు నీటిని నింపే ఇన్ లెట్ సమస్య ఉత్పన్నమైందని, అలాగే మంచినీరుపారే పంటకాలువలోకి మురుగు ప్రవేశిస్తుందని, తద్వారా చెరువులోని మంచినీరు కలుషితం కాకుండా మురుగు నీరు పంటకాలువలోకి ప్రవేశించకుండా నిలుపుదల చేయాలని, మంచినీటి చెరువుగట్లపై పశు సంచారం, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించుటకు పరిరక్షణ ఫెన్సింగ్ ఏర్పాటుకు అనుమతిని కోరుతూ ఎంపిడిఓ టి.విజయసారధికి సింగలూరు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎంపిడిఓ సింగలూరు మంచినీటి చెరువుపై సమగ్ర సమాచారంతో నివేదిక సమర్పించి, చెరువు పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కార్యదర్శి చాపరాల రాజేష్ను ఆదేశించారు.



## విద్యార్థులకు హ్యూమన్ లైబ్రరీ పై అవగాహన

**పెదపారుపూడి మే 19 మేజర్ న్యూస్:** వేసవి శిక్షణా తరగతులలో భాగంగా పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు "హ్యూమన్ లైబ్రరీ" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు యంవియస్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు తమ అభ్యసనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, విద్యావిషయక అవగాహన సామర్థ్యం పెంపొందించుకోవడానికి "హ్యూమన్ లైబ్రరీ" వంటి విధానపరమైన పద్ధతులు ఎంతగానో తోడ్పడతాయని, విద్యార్థులు తమ పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అన్ని కోణాల్లో నుంచి వచ్చే ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలిగే విధంగా సన్నద్ధమైతే ఎటువంటి పోటీపరీక్షలలో అయినా సునాయాసంగా విజేతలుగా నిలుస్తారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు తాము ఎంచుకున్న పాఠ్యాంశంపై మిగిలిన విద్యార్థులు అడిగిన వివిధ రకాల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పేద ప్రజలకు ఆదర్శ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య

**నందిగామ, మే 19, మేజర్ న్యూస్:** పట్టణంలోని 18 వార్డు లో సోమవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి వేడుకలు నిర్వహించారు. సిపిఎం పార్టీ జెండా దిమ్మె వద్ద సుందరయ్య చిత్ర పఠానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య పేద ప్రజలకు కొన్ని వందల ఎకరాలు ఆయన సొంత ఆస్తి పంచి పెట్టిన మహానుభావుడన్నారు. సంతానం కలిగితే స్వార్థం ఏర్పడిందని పేద ప్రజలే ఆయన సంతానము అనుకొని సంతానము కలగకుండాకుండా ఆపరేషన్ చేయించుకున్న నిస్వార్థ ప్రజా సేవకుడన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం తూచా తప్పకుండా పాటించిన మహానుభావుడని, రెడ్డి కులములో పుట్టినప్పటికిని రెడ్డి అనే పదము వద్దు అని సుందరయ్య అని పిలవండి అని చెప్పిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్యన్నారు.పుచ్చలపల్లి సుందరయ్య అలాంటి మహానుభావుడు మరలా పుట్టాలని కోరుకుంటూ 40వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సయ్యద్ ఖాసిం,రవి శేఖర్, ఉప్పు శీను, కరి వెంకటేశ్వరరావు, ఆకుల వెంకట నారాయణ,పాల శ్రీను 18 వ వార్డు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనుల పండుగగా స్వామివారి కళ్యాణం





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో కొలువై ఉన్న అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణం కనుల పండుగగా జరిగింది. సోమవారం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీవారి కల్యాణోత్సవాన్ని వేద పండితులు వేదమంత్రాలతో వైభవంగా జరిపించారు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణోత్సవంలో పదిమంది దంపతులు కళ్యాణ తంతును జరిపారు. ఈ సందర్భంగా చల్లపల్లి కి చెందిన భక్త బృందం విష్ణు సహస్రనామ పారాయణ గోవింద నామాలు పఠనం చేశారు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడు మండలి భవన్నారాయణ, మండలి దినేష్ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.తొలుత స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరించారు.

## అనాధలకు అన్నం ప్యాకెట్లు పంపిణీ




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు 1 ఫౌండేషన్ అధినేత కంఠమనేని రవిశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం అవనిగడ్డలోని అనాథ వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు, సాధువులకు భోజనం ప్యాకెట్లను రవిశంకర్ అభిమానులు చింతలపూడి వెంకటనా రాయణ, పసుపులేటి లాల్ కృష్ణలు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. సాయంత్రం జనసేన నాయకులు వ్యాపారవేత్త రాజనాల వీరబాబు జన్మది నాన్ని పురస్కరించుకుని 100 మందికి షిరిడి సాయి అన్న ప్రసాద్ నిర్వాహ కులు చిట్టా ప్రసాదు చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాజనాల వీరబాబు సంత మార్కెట్లో తన షాపు వద్ద భారీ కేకులు కట్ చేసి మిఠాయిలు పంచగా పలువురు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. దాతల సహాయంతో షిరిడి సాయి అన్నప్రసాదం నిర్వాహకులు చిట్టా ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యార్థి నోట్లో మూత్రం పోసి హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




**గన్నవరం, మే 19, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా, చంద్రగిరి ప్రాంతంలో ఉన్న శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్న జేమ్స్ అనే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిపై గత కొంతకాలంగా కులవివక్ష చూపిస్తూ, కొంతమంది రౌడీ షీటర్లతో కలిసి అత్యంత దారుణంగా కొట్టి, పలు విధాలుగా హింసించి, నోట్లో మూత్రం పోసిన ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని సోమవారం విజయవాడ అంబేద్కర్ స్మృతీ వనంలో జరిగిన సమావేశం సందర్భంగా డి బి పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాదాపు ఒక రోజంతా జేమ్స్ ని రాడ్లతో కొట్టి హత్యాయత్నం చేసిన యశ్వంత్ నాయుడు, రూపీ, బ్లేడ్ కిరణ్, హోటల్ ఎలైట్ పార్క్ యజమాని పవన్ లపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డీబీపీఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నాము, అలాగే దీనంతటికీ కారకుడైన యశ్వంత్ నాయుడు అనే కుల దురహంకార విద్యార్థిని శాశ్వతంగా కాలేజ్ నుండి తొలగించి మరే ఇతర కాలేజీలోనూ చదవడానికి అర్హతలేని విధంగా చూడాలని కోరుతున్నాము. ఇంతటి కుల వివక్ష కలిగి, అత్యంత దుర్భరమైన, నీఛాతీ నీచమైన మానసికస్థితి ఉన్నవారు విద్యార్థిగా ఉండడానికి అర్హులు కాదు. ఇలాంటి వారు సమాజానికి పట్టిన చీడపురుగులు. ఈ ఘటన జరిగిన తర్వాత బాధితుడు ఫిర్యాదు చేయడానికి పోలీసులను సంప్రదించగా కొందరు అతనికి సహకరించకపోగా, కేసు పక్కదారి పట్టించడానికి ప్రయత్నించారని తెలిసింది, అలాంటి పోలీసులపై జిల్లా ఎస్పీ శాఖాపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కాలేజీ యాజమాన్యం, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను ఏవిధంగానైనా హింసించినా, వారిని ఇబ్బందులకు గురిచేసినా, ఎంతటి వారైనా సరే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరిక చేస్తున్నాం. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పీతల శ్యామ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి అబ్రహం, విజయ రాజు, సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొడాలి దయాకర్, యోగ్గొని గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందించే ఇళ్లను త్వరితగతిన నిర్మించండి






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పేదలకు అందించే ఇళ్లను త్వరితగతిన నిర్మించాలని, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి ఎం శివప్రసాద్, కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు, హౌసింగ్, వీఎంసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండిఎం శివప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేదలందరికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్టర్లు అందరూ సహకరించాలని త్వరితగతిన ఇళ్లన్నీ పూర్తి చేయాలని అన్నారు. కాంట్రాక్టర్లు, అధికారుల మధ్యలో ఉన్న సమన్వయ లోపం లో ఉన్న సమస్యలను ముఖాముఖి చర్చించడంతో సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వం తరపునుండి వారికి సంపూర్ణ సహాయం అందుతుందని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. కాంట్రాక్టర్లకు కేటాయించిన ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి గడువులోపు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి సూపరింటెండెంట్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి విభాగం పి వెంకట నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, హౌసింగ్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ వేణుగోపాల్, పిడి లీలారాణి, హౌసింగ్ సిబ్బంది, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం నివారణ చర్యలు ప్రతి ఒక్కరు తీసుకోవాలి

**మేయర్ రాయన భాగ్యలక్ష్మి**

**అగ్ని ప్రమాదం జరిగితే సమయస్ఫూర్తితో వ్యవహరించాలి**

**వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదం నివారణ చర్యలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆదేశాల మేరకు అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు, ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వంటి విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అగ్ని ప్రమాదం నివారణ చర్యలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజలను ప్రమాదానికి గురికాకుండా ఉండేందుకు ప్రమాదంలోకి దూసుకు వెళ్లే ఫైర్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని. పనిచేసే కార్యాలయంలో కానీ ఇంట్లో కాని అగ్ని ప్రమాదం జరగకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి విషయాలను మాక్ డ్రిల్ ద్వారా వీఎంసి సిబ్బందికి తెలియ చేయడం ద్వారా అగ్ని ప్రమాదం ఎప్పుడు జరిగిన వారికి వారి ప్రాణాలను ఎలా కాపాడుకోవాలని అవగాహన వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగితే సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, ముఖ్యంగా విజయవాడ నగరపాలక సంస్థ రికార్డ్ కీపర్, సిబ్బంది ముఖ్యంగా తెలుసుకోవాలని ప్రమాదం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకునే అవగాహన వాళ్ళకు ఉండాలని వారి చేత మోక్ డ్రిల్లో మంటల ఎలా ఆర్పాలి వంటి విషయాలని వారి చేత చేయించారు. సిబ్బంది కూడా వారి కుటుంబ సభ్యులతో ఈ విషయాలని పంచుకుంటూ అగ్నిప్రమాదం జరగకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైయర్ సిబ్బంది కమిషనర్ ఛాంబర్ వద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ అలారం ద్వారా వచ్చే ధ్వని వినిన వీఎంసి సిబ్బంది వెంటనే బయటికి వచ్చేయాలని, రూములో పొగలు కమ్మేస్తే పాకుకుంటూ బయటికి రావాలని, భవనంలో కింద వైపు మంటలు వ్యాపిస్తే డాబా పైకి వెళ్లాలని, డాబా పైకి ఎక్కిన బాధితులను ఫైర్ సిబ్బంది నిచ్చెన, తాడు ద్వారా వారిని మోసుకుంటూ ఎలా తీసుకు వస్తారు, ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను ఎలా ఆర్పుతారో అంబులెన్స్ ద్వారా వారికి దగ్గరలోని హాస్పిటల్ కి ఎలా చేరుస్తారు వంటి విషయాలను సిబ్బందికి చూపించారు. కేవలం పనిచేసే కార్యాలయాలోనే ఉన్నాయి కాకుండా ఇంటి వద్ద అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, గ్యాస్ సిలిండర్ లీక్ అయితే తడి టవల్ లేదా దుప్పటితో చుట్టేస్తే మంటలు ఆరిపోతాయని, కళా యిలో మంటలు వచ్చేస్తే వంట గదిలో ఉన్న పిండిను దానిపై చిన్న చిన్నగా వేస్తే మాటలు ఆగిపోతాయని, బాండీలో మంటలు వస్తే ఆక్సిజన్ రానీయ కుండా మూతను క్రమంగా కొంచెం కొంచెంగా ఎలా మూస్తే మంటలు ఆగుతాయని అవగాహన కల్పించారు. ఈ మోక్ డ్రిల్ లో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, అవతు శైలజ రెడ్డి, కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, వీరమాచినేని లలిత, చెనగిరి రామ్మోహన్, తిరుపతమ్మ, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ సృజన, సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ పీ సత్య కుమారి, వీఎంసి రీజినల్ ఫైర్ ఆఫీసర్ ఎన్. వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ డి.మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యం. రాజా, ఎన్టీఆర్ జిల్లా డిస్టిక్ట్ ఫైర్ ఆఫీసర్ శంకర్ రావు, యస్ఎఫ్ఓలు నరేష్, గౌతమ్, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ హైనీ 111వ జయంతి






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మదర్ హైనీ 111వ జయంతి ఉత్సవాలు స్థానిక హైనీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హైనీ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన ఓల్డ్ స్టూడెంట్స్ ఈ కార్యక్రమాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మదర్ హైనీ సేవలను కొనియాడారు. మదర్ హైనీ సదాశయంతో, పేద విద్యార్థుల సంక్షేమం కోసం, నిరంతరం పాటుపడి అనాథలను అక్కున చేర్చుకుని హైనీ ఉన్నత పాఠశాలను, వసతి గృహాల్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన మహనీయురాలని కొనియాడారు.మరో ఆత్మీయ అతిథి బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ మాట్లాడుతూ మదర్ హైనీ జ్ఞాపకాలు కలకాలం మన మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని కొనియాడారు. పేదల, అనాథల, అన్నార్తులకు సేవ చేసిన మహనీయురాలు మదర్ హైనీ అని అన్నారు. మహోన్నతమైన ఆశయాలతో, మచిలీపట్నం చుట్టుపక్కల ప్రాంతాల అనాథ పిల్లలను, పేద పిల్లలను అక్కున చేర్చుకొని వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన మరో 'మదర్ తెరిసా' అని కొనియాడారు. ఆ చైతన్య మూర్తి,సేవా దీప్తి, సంకల్ప బలమే ఇప్పటి తరం వారికి ప్రేరణ అన్నారు. మానవ సేవ, పరోపకారం, సదాశ యాలను మదర్ హైనీ స్ఫూర్తితో తమ బెరాక మినిస్ట్రీస్ సంస్థ ద్వారా తాము కొనసాగిస్తూ ముందుకు నడుస్తున్నామన్నారు. మదర్ హైనీ కలకాలం పేద విద్యార్థుల గుండెల్లో కొలువై ఉంటారన్నారు.

ఎందరో అనాథ పిల్లలను అక్కున చేర్చుకొని వారికి ఉచిత విద్య వసతులు అందించిన 'హైనీ' సేవలు చిరస్మరణీయ మన్నారు. మదర్ హైనీ దగ్గర చదువుకున్న ఓల్డ్ స్టూడెంట్స్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని హైనీ మాత సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, హైనీ ఓల్డ్ స్టూడెంట్స్ హెన్రీ ఇమాన్యుయల్ కన్నా జాషువా ,దాసరి చిన్నా, చందన కుమార్,కుక్కల వీరబాబు,దినేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.హైనీ ఓల్డ్ స్టూడెంట్స్ హెన్రీ ఇమాన్యుయల్ కన్నా జాషువా ,దాసరి చిన్నా, చందన కుమార్,కుక్కల వీరబాబు,దినేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శ నాయకులు పుచ్చలపల్లి



జగ్గయ్యపేట: మే 19 మేజర్ న్యూస్ : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సుందరయ్య చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య 20 సంవత్సరాల పాటు పార్లమెంట్, శాసనసభ సభ్యుడిగా కొనసాగారని, ఆయన పార్లమెంట్ కి సైకిల్ పై వెళ్లన ఆదర్శ నాయకుడని, పేద ప్రజలకు కొన్ని వందల ఎకరాలు ఆయన సొంత ఆస్తి పంచిపెట్టిన మహానుభావుడు సంతానం కలిగితే స్వార్థం ఏర్పడిందని సంతానము కలగకుండా ఆపరేషన్ చేయించుకున్న నిస్వార్థ ప్రజా సేవకుడు, కమ్యూనిస్టు సిద్ధాంతం తూచా తప్పకుండా పాటించిన మహానుభావుడు రెడ్డి కులములో పుట్టినప్పటికి రెడ్డి అనే పదము తీసివేసి తన పేరును సుందరయ్యగా మార్చుకున్నారని, తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి ఉద్యమాన్ని నడిపి లక్షలాది ఎకరాలను పేదలకు పంచి ఇచ్చిన మహానుభావుడు పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సిపిఎం పార్టీ నాయకులు కాకనబోయిన లింగారావు, పుట్టం పుల్లారావు, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన సుబ్బారావు, కాకనబోయిన వెంకటేశ్వరరావు, జె వెంకటరావు, షేక్ మీరా సాహెబ్, పుట్టం హనుమంతరావు, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం




**నందిగామ, మే 19, మేజర్ న్యూస్:** కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా కృష్ణవేణి సొసైటీ ఆఫీస్ నుంచి గాంధీ సెంటర్ వరకు సభ్యులందరూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ గురించి అందరూ తెలుసుకుని జాగ్రత్తగా జీవించాలని అన్నారు. ఈ సభకు పిడి పిఎం. ఓ.ఆర్. డబ్ల్యూ.లు, సభ్యులు తదితరులు హాజరయ్యారు.



## గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్

**గుడివాడ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, ఆదేశాల మేరకు, గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ నీల్ ఆధ్వర్యంలో ఈరోజు గుడివాడ సబ్ డివిజన్ పరిధిలోని టిడ్కో గృహాల వద్ద కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ విస్తృతంగా నిర్వహించారు. ఈ ఆపరేషన్లో మద్యం అక్రమ రవాణా నివారణ, మాదకు ద్రవ్యాలు, గంజాయి నియంత్రణ, సరైన ధ్రువపత్రాలు లేని ద్వి చక్ర వాహనాల తనిఖీ, పాత కేసుల్లో నిందితుల ఇళ్లల్లో విశృత తనిఖీలు మొదలైనవి నిర్వహిస్తూ నేర నియంత్రణకు విశిష్ట కృషి చేస్తున్నారు. ఎవరైనా అనుమానితంగా తారసపడితే వారి యొక్క వివరాలను సేకరించి గత నేరచరిత్ర ఏమైనా ఉన్నది లేనిది విచారణ చేపడుతున్నారు. సోమవారం నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్లో 27 ఎటువంటి పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను, ఒక ఆటో, ఒక కారు, స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది సిబ్బంది పాల్గొన్నారు.ఎవరైనా సమస్యలు సృష్టించిన, గొడవలను ప్రేరేపించిన, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కనుక సామరస్యంతో మెలగి గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. ఎవరైనా అనుమానితులు ఎదురుపడితే వారికి సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందజేయాలని తెలియజేశారు.

## కవుల రచనలు ప్రజా జీవితాన్ని సమాజ చైతన్యాన్ని ప్రతిబింబించేవి గా ఉండాలి



**కంచికచర్ల మే 19 మేజర్ న్యూస్ :** కవుల రచనలు ప్రజా జీవితాన్ని, సమాజ చైతన్యాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలని ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న సూచించారు. గోరేటి వెంకన్న సోమవారం కంచికచర్లకు చెందిన కవి, వర్ధమాన రచయిత తంగిరాల సోని స్వగృహంలో కొంత సేపు గడిపారు.సోని రాస్తున్న కవితలు, రచనలు ఆసక్తిగా చదివి ఆనందించారు. ఈనెల 18న విజయవాడలో జరిగిన కలేకూరి ప్రసాద్ సభ సక్సస్ చేయడం పట్ల సోనీని ప్రత్యేకంగా అభినందించారు. సమాజాన్ని చైతన్య పరిచే విధంగా కవితలు రచనలు చేయాలని, బడుగు బలహీన వర్గాల బాధలు, వారి జీవిత యథార్థ సంఘటనలు కవితలలో కనిపించాలన్నారు. ఈ సందర్భంగా గోరేటి వెంకన్న సోనీ కుటుంబ సభ్యులతో కొద్ది సమయం గడిపారు. వెంకన్నకు తంగిరాల సోని కవితా సంపుటి బ్లాక్ వాయిస్ ను అందజేశారు. సాహిత్య కార్యక్రమాల నిర్వహణ బాగున్నదని, మహనీయుల సభలు విజయవంతం చేయడం, పుస్తకాలు ముద్రణ తదితర అంశాలను అడిగి తెలుసుకొని సోనీ ని కొనియాడారు. కవులు కోయి కోటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ తాడీ ప్రకాష్ తదితరులు వెంకన్న వెంట ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ' పథకానికి ఈ కేవైసీ చేయించండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ' పథకానికి సంబంధించి సొంత పొలం కలిగి ఉన్న ప్రతి రైతు అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా ఈకేవైసీ తప్పక చేయించుకోవాలని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. స్థానిక సచివాలయ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ' పథకానికి సంబంధించి రైతులకు సోమవారం గ్రామ సదస్సు నిర్వహించడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం ప్రతి రైతుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పథకం అని, ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో బొలిశెట్టి నాని, మోకా వెంకన్న, జొన్నల నాగమల్లేశ్వరరావు, గణప బత్తుల కనకయ్య, ఆముదాలపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, వీఆర్వో గోవిందరాజులు పాల్గొన్నారు.

## నా పని చేసి పెట్టండి..

### చెవి దిద్దులు తీసి టేబుల్ పై ఉంచి, అధికారులను వేడుకున్న యువతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం మీకోసంలో అధికారుల ఎదుట నా పని చేసి పెట్టండి అంటూ చెవి దిద్దులు తీసి టేబుల్ పై ఉంచి అధికారులను యువతి వేడుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం కోర్టులో గెలిచిన ఇంటి స్థలమునకు అన్ని అనుమతులు ఉన్న తలకటూరు గ్రామం జనసేన నాయకులు అడ్డంకులు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. స్థానిక జనసేన నాయకులు లంచం ఇస్తే గాని యువతి పని చెయ్యం అని తేల్చి చెప్పారు అని తల్లిదండ్రులు లేని భార్గవి ఆరోపించింది. నాయకులపై స్థానిక కలెక్టరేట్ కార్యాలయం మీకోసం లో ఫిర్యాదు చేయటానికి వచ్చిన ఆమె తన వద్ద డబ్బులు లేవని చెవులకు ఉన్న దిద్దులు తీసి ఇచ్చి పనిచేయవలసిందిగా పిజిఆర్ఎస్ అధికారుల వద్ద కన్నీటి పర్యంతం అయింది.

## వర్షపు నీరు రోడ్డుపైన నిలవకుండా కూడదు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వర్షపు నీరు రోడ్డుపైన నిలువ ఉండకూడదని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం తన పర్యటనలో భాగంగా బెంజ్ సర్కిల్, డివి మేనర్ రోడ్, జమ్మిచెట్టు సెంటర్, రమేష్ హాస్పిటల్ రోడ్, నిర్మలా కాన్వెంట్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఒక ప్రాంతం లో డీసిల్టింగ్ చేసినప్పుడు కేవలం సైడ్ డ్రైన్లో నే కాకుండా కలవట్లలో కూడా డీసిల్టింగ్ చేసి పూర్తి స్థాయిలో ఎటువంటి వ్యర్థాలు పూడికలు కాలువలో లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ సిబ్బంది క్షేత్రస్థాయి నుండి పై స్థాయి వరకు సమన్వయంతో పని చేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉత్తమ విధానాలతో సమస్యలను అధిగమించాలని, అందులో భాగంగా చీఫ్ ఇంజనీర్ ప్రతిరోజు క్షేత్రస్థాయి సిబ్బంది నుండి సమస్యలు సేకరించి, నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యకుమారి, పి సత్యనారాయణ, జాయిన్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకట సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సిటీ ప్లానర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొలువుదీరిన కాపుసంఘ త్రిమూర్తుల విగ్రహాలు



**గుడ్లవల్లేరు వైఎస్సార్ వంతెనపై రాయలు, వంగవీటి, ఎస్వీల విగ్రహాల సముదాయం**

**21 లక్షలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన గుడ్లవల్లేరు కాపు సేవా సమితి**




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరులో వైఎస్సార్ వంతెనపై కాపు సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గురు కాపు ప్రముఖుల విగ్రహాల సముదాయం అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంటోంది. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయలు, కాపు రాజకీయోద్యమ ప్రదాత వంగవీటి మోహన రంగారావు (రంగా), విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావుల విగ్రహాల సముదాయం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సుమారు 15 లక్షల అంచనాతో 6నెలల క్రితం చేపట్టిన విగ్రహాల సముదాయ పనులు నేడు 21 లక్షలకు చేరి శరవేగంగా తుది మెరుగులు దిద్దుకుంటూ మే ఆఖరి వారంలో వైభవోపేతంగా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ఏదిఏమైనా కాపు సంఘీయుల సమైక్యతను సుస్పష్టం చేస్తున్న విగ్రహాల సముదాయ నిర్మాణం రాబోయే కాలంలో గుడ్లవల్లేరు ప్రాంతంలో కాపు సంఘీయుల సామాజిక, రాజకీయోద్యమాలకు స్ఫూర్తినిస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**శ్రీకృష్ణదేవ రాయలు :** ఇరవై సంవత్సరాల వయసులో విజయనగర సామ్రాజ్య సింహాసనాన్ని అధిష్ఠించి,1509 ఫిబ్రవరి 4 నుండి1529 అక్టోబరు 17 వరకు విజయనగర చక్రవర్తిగా శ్రీకృష్ణదేవ రాయల పాలన విజయనగర సామ్రాజ్యమును అత్యున్నతస్థితికి చేర్చింది. భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తిగా, ఆంధ్ర భోజుడుగా, కన్నడ రాజ్య రమా రమణిగా కీర్తించబడుతూ, కవి పండితుడై సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా సంస్కృతంలో జాంబవతీ కళ్యాణము, మదాలసా చరితం, సత్య వధూప్రీణనం, సకలకథాసార సంగ్రహము, జ్ఞాన చింతామణి, రసమంజరి గ్రంథములు, తెలుగులో ఆముక్తమాల్యద లేక గోదాదేవి కథ అనే గ్రంథాన్ని రచించాడు. తెలుగుదేలయన్న దేశంబు తెలుగేను తెలుగు వల్లభుండ తెలుగొకండ ఎల్ల నృపులు గొలువ ఎరుగువే బాసాడి దేశభాషలందు తెలుగు లెస్స అన్న పలుకులు రాయలు వ్రాసినవే. రాయల ఆస్థానానికి భువన విజయము అని పేరు.

**వంగవీటి మోహన రంగారావు :** కృష్ణాజిల్లా, కాటూరులో వంగవీటి సీతారామయ్య, సావిత్రమ్మ దంపతులకు 1947 జూలై 4న జన్మించి, 1981 మున్సిపల్ ఎన్నికల్లో అన్న రాధా వారసత్వంగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, 1985లో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఏగా విజయం వంగవీటి మోహన రంగారావును ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక వ్యక్తిగా స్థిరపరిచింది. రంగా తన రాజకీయ జీవితంలో సామాజిక న్యాయ అంశాలపైనే దృష్టి సారించి, పోలీసు హింసకు వ్యతిరేకంగా, విజయవాడ అణగారిన వర్గ గిరిపురం నివాసితులకు భూ పట్టాలను పంపిణీకి వాదించాడు. తన భద్రతకు ముప్పు ఉన్నప్పటికీ, డిమాండ్లపై ఒత్తిడి తేవడానికి నిరవధిక నిరాహార దీక్ష చేస్తుండగా 1988 డిసెంబరు 26న వంగవీటి మోహన రంగారావును భక్తుల వేషంలో దుండగుల బృందం దాడి చేసి చంపేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా, మరి ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలోని రంగా అభిమానులు, కాపు సంఘీయులను కుదిపేసిన రంగా మరణం రాష్ట్రంలో చారిత్రాత్మక కాపు రాజకీయోద్యమానికి నాంది పలికింది.

**ఎస్వీ రంగారావు :** కృష్ణాజిల్లా నూజివీడులో 1918 జూలై 3వ తేదీన తెలగ నాయుళ్ళ వంశంలో కోటీశ్వరనాయుడు, లక్ష్మీ నరసాయమ్మ జన్మించిన సామర్ల వెంకట రంగారావు మద్రాసు, ఏలూరు, విశాఖపట్నంలో చదువుకునే రోజుల నుండే నాటకాల్లో పాల్గొనేవారు. నటనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించడం కోసం తన ఫైర్ ఆఫీసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి 1946లో నటుడిగా వరూధిని అనే తొలి చిత్రంతో దాదాపు మూడు దశాబ్దాలపాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో మూడొందల చిత్రాలకు పైగా నటించారు. రావణుడు, హిరణ్యకశిపుడు, ఘటోత్కచుడు, కంసుడు, కీచకుడు, నరకాసురుడు, మాంత్రికుడు లాంటి ప్రతినాయక పాత్రలలోనే కాక, సహాయ పాత్రలలోను తనదైన ముద్ర వేసి, పాతాళ భైరవి, మాయాబజార్, నర్తనశాల ప్రముఖ పాత్రలు పోషించిన కొన్ని సినిమాలు. నర్తనశాలలో నటనకు భారత రాష్ట్రపతి బహుమతి, ఇండోనేషియా ఫిల్మ్ ఫెస్టివల్ బహుమతి అందుకున్న ఎస్వీ రంగారావు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం ద్వితీయ ఉత్తమ చిత్రంగా, రెండవ చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది బహుమతులు అందుకున్నాయి. విశ్వనట చక్రవర్తి, నటసార్వభౌమ, నటసింహ బిరుదులు పొందిన ఎస్వీ రంగారావు 1974లో యాభై ఆరేళ్ళ వయసులో మద్రాసులో గుండెపోటుతో మరణించారు. నటుడిగా ఆయన చివరి చిత్రం యశోదకృష్ణ (1975).

# తెలుగు వాడి సత్తాని ప్రపంచానికి చాటి చెప్పింది ఎన్టీఆర్





**పెడన, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని సత్తాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఏకైక వ్యక్తి మన నందమూరి తారక రామారావు అని మంత్రి కొల్లు రవీంద్ర, నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో గల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. మినీ మహానాడు కార్యక్రమం నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన సమాజం కోసమే పని చేశారు అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే అది కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీ హయాంలోనే అని చెప్పారు. పార్టీ స్థాపించి ఆరు నెలల కాలంలో పార్టీని అధికారం వైపు నడిపించిన ధీశాలి అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఉండాలన్నారు. కూడు గుడ్డ నీడ ప్రతి పేదవానికి ఒక్క టిడిపి హయాంలోనే అందిందని చెబుతూ, నిరుపేదలకి పక్కా గృహాలు ఆనాడే ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనిని స్పష్టం చేశారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, ఇలా అనేక సంక్షేమ పథకాలు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని తెలిపారు.

అనంతరం తెలుగుదేశం పార్టీ అంతర్జాతీయ స్థాయిలలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బుల్లయ్య పెడన నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘురామరాజు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పెడన నియోజవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పసుపు సైన్యం, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన హోంగార్డుల కుటుంబానికి ఆర్థిక సాయం



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో పని చేస్తున్న హోంగార్డ్ (హెచ్.జి. నెం 535) పి.శ్రీమన్నారాయణ (45) నగర హోంగార్డు యూనిట్‌లో విధులు నిర్వహిస్తూ బ్రైన్ స్టోక్ తో మరణించినారు. మరణించిన హోంగార్డు శ్రీమన్నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5 లక్షల నగదు చెక్కును సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు చేతుల మీదుగా శ్రీమన్నారాయణ భార్య పి.నరసమ్మకి అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి. సరిత, హోంగార్డు ఆర్.ఐ. కె.సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా విష్ణు సమేత నాగలక్ష్మి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి**





**కంచికచర్ల మే 19 మేజర్ న్యూస్ :** స్థానిక వసంత కాలనిలో వేంచేసియున్న నాగలక్ష్మి అమ్మవారి 13 వ వార్షికోత్సవం సందర్భంగా మహావిష్ణు సమేత నాగలక్ష్మి అమ్మ వాళ్ళ కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నేతలు ఆలయ ధర్మకర్తలతో కలిసి కోగంటి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందచేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నన్నపనేని లక్ష్మీ నారాయణ దంపతులు,మహిళలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పసుభొట్లపాలెం దళిత స్మశానవాటిక మెరకచేయండి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలోని కౌతరం పంచాయతీ శివారు పసుభొట్లపాలెం దళిత స్మశానవాటికను మట్టితోలి మెరక చేయాలంటూ గుడ్లవల్లేరు ఎంపిడిఓ విజయసారధిని సోమవారం కలసిన పసుభొట్లపాలెం దళితులు వినతిపత్రం సమర్పించారు. వినతిపై ఎంపిడిఓ స్పందిస్తూ స్మశానవాటిక మెరకకు స్థానికంగా మట్టి వెసులుబాటు పరిశీలించి ఉపాధి హామీలో చర్యలు చేపడతామంటూ, పసుభొట్లపాలెం దళిత స్మశానవాటిక అభివృద్ధికిగాను మట్టి తవ్వకానికి అందుబాటులోవున్న వివరాలను సమర్పించవలసినదిగా కౌతరం కార్యదర్శి జయలక్ష్మిని ఆదేశించారు

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999